1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 04, 2025 | www.navatelangana.com

ఖైదీలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యం

- జైళ్లశాఖ డీజీ డా. సౌమ్యమిశ్రా



నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

జైలు శిక్ష పడిన వారిలో మార్పు తీసుకురావడానికి జైళ్లలో సంస్కరణలు చేస్తున్నామని అందులో భాగంగా వారిలో ఉన్న మేళకువలను వెలికి తీయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జైళ్ళ శాఖ డీజీ డా. సౌమ్యమిశ్రా అన్నారు. నిజామాబాద్ నగర శివారులోని జిల్లా జైలును, కామారెడ్డిలోని సబ్ జైలును డీజీ సౌమ్యమిశ్రా, ఐజి సంపత్, జిల్లా ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ కేంద్ర కారాగారంలో ఉన్న వివింగ్ యూనిట్ ను జిల్లా జైలుకు తరలించగా దానిని డీజీ సౌమ్యమిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఖైదీలు తయారు చేసిన బట్టలు, టవల్స్, న్యాపికిన్, బెడ్ షీట్స్ లాంటివి ఉత్పత్తికి కావాల్సిన 13 మిషన్లు ఉన్నాయని తెలిపారు. ఖైదీలలో మార్పు తేవడానికి ఉపయోగపడుతుందన్నారు.

ప్రజావాణికి 141 ఫిర్యాదులు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సందర్భగా డీ-వార్మింగ్ డే ను పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి

ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభం

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్స్ స్థానానికి ముగ్గురు..
- మొత్తం 13 సెట్ల నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరిం చారు.

సోమవారం నాడు రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్ల స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుం దని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

శ్రమజీవుల సంక్షేమం పట్టని బడ్జెట్

- కార్పోరేట్‌ల సేవలో కాకుండా
- కార్మిక, రైతాంగ, ప్రజల సంక్షేమంపై ఆలోచించాలి
- బడ్జెట్ కేటాయింపులు సవరించి
- రాష్ట్రానికి నిధులు కేటాయించాలి
- సీపీఐ(ఎం) డిమాండ్.. బడ్జెట్ ప్రతుల దహనం




నిజామాబాద్‌లో దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న పార్టీ నాయకులు.. బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్

'నరేంద్ర మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పెట్టుబడిదారులకు జేబులు నింపే విధంగా ఉంది. దేశంలోని కార్మిక రైతాంగ ప్రజల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉంది. వీరందరి శ్రమ ద్వారా దేశం అభివృద్ధి చెందుతా ఉంటే నరేంద్ర మోడీ సర్కార్ మాత్రం వీరి సంక్షేమానికి నూతన బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం దౌర్భాగ్యం. బడ్జెట్‌లో కేటాయింపులు సవరించి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని' సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిజామాబాద్, బోధన్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన చేపట్టారు.

కంఠేశ్వర్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌ని సవరించి, పున పరిశీలన చేసి ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని, అందులో తెలంగాణ మీద మరింత కపట ప్రేమ చూపిస్తున్నదని విమర్శించారు. ఈ బడ్జెట్లో అన్ని రాష్ట్రాల మాదిరిగా అన్ని రకాల పన్నును కష్టజీవుల కష్టం నుంచి పన్నులు చెల్లిస్తూ ఉంటే.! అదే కష్టజీవుల బతుకులను బాగు చేయటానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల కోసం బీహార్ రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు చేశారని అన్నారు. ఇతర రాష్ట్రాలకు కేటాయించినట్టే తెలంగాణ కూడా కేటాయించాలని, జనాభా దామాషా పద్ధతిలో ఆయా వర్గాలకు, ఆయా వృత్తుదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

బడ్జెట్‌లో జిల్లాకు సైతం మొండిచేయి చూపిందని, బోధన్ నుంచి బీదర్ రైల్వే ట్రాక్ విషయం చర్చనేలేదని, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే లైను మాటే ఊసె ఎత్తలేదని అన్నారు. అలాగే పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడంలో శ్రద్ధ పెట్టలేదు. హైదరాబాద్ టు నిజామాబాద్ వరకు డబల్ ట్రాక్ ఊసే లేదు. అంటే ప్రజా సమస్యలను పక్కకు పెట్టింది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను భుజాని ఎత్తుకున్నది. కాబట్టి ఈ బడ్జెట్ లో మార్పు చేసి తెలంగాణ ప్రజానీకం బ్రతుకుల్లో ఆనందం వెల్లి విరిసేలా బడ్జెట్ ని సవరించి, పునపరిశీలించి తెలంగాణకు అత్యధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కల్లబొల్లి మాటలు చెబుతూ వస్తున్న మీకు భవిష్యత్తు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, సురేష్, నాయకులు నల్వాల నరసయ్య, సుజాత, అనసూయమ్మ, ఈవీఎల్ నారాయణ, కృష్ణ, శంషుద్దీన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : సీపీఐ(ఎం) బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నూర్జహాన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో శ్రమజీవుల సంక్షేమానికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని విమర్శించారు. నిరంతరం ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అంతర్జాతీయంగా తగ్గుతు ఉంటే మన దేశంలో మాత్రం కార్పొరేట్ల లాభాల కోసం ధరలను పెంచుతూ సామాన్యులపై భారాలు మోపుతున్నారని అన్నారు. అదేవిధంగా ఈరోజు ప్రభుత్వ రంగాల్లో లక్షలాది మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తా ఉంటే కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. బడ్జెట్ సవరించి కార్మిక, రైతుల, ప్రజల సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ గంగాధరప్ప, బోధన్ ఏరియా కార్యదర్శి జంబిశెట్టి శంకర్ గౌడ్, ఆర్మూర్ ఏరియా కార్యదర్శి పల్లపు వెంకటేష్, వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, ఏరియా కమిటీ సభ్యులు గంగాధర్,ఎస్ కుమారస్వామి, నేరేడు గోపి, మేకల మల్లేష్, పట్నం రాములు, తీగల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయండి

శాసనమండలి ఎన్నికల నిర్వహణకు
రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి


సూచనలిస్తున్న కలెక్టర్

శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కోసం ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను అదనపు కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. శాసన మండలి సభ్యుల ఎన్నికల సందర్భంగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి మేరకు గదులను ఏర్పాటు చేయాలని, సి.సి.కెమెరాలు, పోలీసు బందోబస్తు వంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ జనార్ధన్, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రవిశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులుగా నీలం చిన్నరాజులు



నవతెలంగాణ-కామారెడ్డి

బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నీలం చిన్న రాజులను నియమించారు. పార్టీకి సంబంధించి కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ.. చిన్న రాజులును జిల్లా అధ్యక్షులుగా సోమవారం ప్రకటించారు. చిన్న రాజులు మొదటి నుంచి బీజేపీలో కొనసాగుతున్నారు. పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు. ఈసారి చిన్న రాజులుతో పాటు మరొకరు అధ్యక్ష పదవి కోసం ప్రయత్నించగా చివరికి చిన్న రాజులు వైపే పార్టీ నాయకత్వం మొగ్గు చూపించింది. జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన ఆయనకు ఆయన సన్నిహితులు, అభిమానులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

విపత్తులు సంభవించిన సమయాల్లో
ప్రజలకు అండగా నిలవాలి

- 'ఆపద మిత్ర' శిక్షణ ప్రారంభోత్సవంలో కలెక్టర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్..


హాజరైన కమ్యూనిటీ వాలంటీర్‌లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలం టీర్లకు సూచిం చారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలం టీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్య క్రమం పేరిట శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభిం చారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ ఎంతో కీలకమై నదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు.

ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించనున్నట్టు తెలిపారు.

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. భూకంపం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ, అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆపదమిత్ర కార్యకర్తలు ఎంతో గురుతర బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉన్నందున శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు కురిసిన పుడు, భూకంపాలు, పేలుళ్ల వంటి విపత్తులు సంభవించి నప్పుడు, ప్రమాదకర రసాయ నాలు విడుదలైన సమాయాలలో ఎలా వ్యవహ రించాలి, ఎలాంటి పరికరాలు వినియోగించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా ఇరవై రోజుల పాటు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం తయారీకి పూర్వవైభవం తెస్తాం

- అనకాపల్లిలో బెల్లం తయారీ పరిశీలించిన ఏఎంసీ


బెల్లం తయారీ, నాణ్యత పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్, పాలకవర్గం, అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

బెల్లం తయారీకి పూర్వవైభవం తీసుకొస్తామని భిక్కనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి బెల్లాన్ని మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికార బందంతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహాయ సహకారాలతో కామారెడ్డి నియోజకవర్గంలో బెల్లం ఉత్పత్తి రంగాన్ని పెంచి రైతులు చెరుకును ఉత్పత్తి చేయించి పూర్వవైభవం తీసుకొస్తామని తెలిపారు. చెరుకు నజరానా తీపి ఖజానా బెల్లం ముడి సరుకును ఉత్పత్తి చేసి మళ్లీ మార్కెట్లోకి వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేయడం కోసం అనకాపల్లిలోని బెల్లం ముద్దల ను పరిశీలించినట్లు తెలిపారు. వారి ఉత్పత్తి ఆర్థిక అభివద్ధి అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెరుకు ఉత్పత్తిదారులకు సరైన విధంగా సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ పరంగా వారికి ప్రోత్సాహం అందించి బెల్లము ఉత్పత్తిని పెంచడం కోసమే అనకాపల్లి పర్యటన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ స్వామి, కార్యదర్శి నరసింహులు, డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

నిధులు తీసుకురాని
బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపిన బీజేపీ
- మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్

రాష్ట్రంలో బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నా. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు తీసుకు రాలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. నిధులు తీసుకురాని ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాగాంధీ కూడలిలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా బిజెపికి అనుకూలంగా ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ నుండి జీఎస్టీ, టాక్స్‌ల ద్వారా వేల కోట్ల రూపాయలను కేంద్రా ప్రభుత్వానికి పంపుతున్నా. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణకు మొండి చేయి చూపించిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, యువజన నియోజకవర్గ విభాగం, కామారెడ్డి అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, షేరు ,రాజా గౌడ్ షేరు మైనార్టీ సెల్ సిరాజుద్దీన్, బీసీ సెల్ పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు జొన్నల నర్సింలు, రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీరాజం, దోమకొండ శ్రీనివాస్, జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష


నిజామాబాద్‌లో మాట్లాడుతున్న సుడా చైర్మన్ కేశ వేణు..


కామారెడ్డిలో దిష్టిబొమ్మతో నిరసన

కంఠేశ్వర్ : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసిందని సుడా చైర్మన్ కేశ వేణు మండిపడ్డారు. పులాంగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నిరసన చేపట్టారు. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. కేశ వేణు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచి బీజేపీ ఎంపీలు ఇద్దరు మంత్రులు తెలంగాణకు నిధులు తేవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,పిసిసి కార్యదర్శి రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులున్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు జంబి హనుమాన్ ఆలయ కమిటీ డైరెక్టర్ థోండి రమణ ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరిస్తానని, పెండింగ్లో ఉన్న పనులన్నీ పరిశీలించి పరిష్కారం అయ్యే విధంగా తన వంతు సహాయం అందిస్తానని, విద్యార్థుల సర్టిఫికెట్లు గానీ రైతుల భూములు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారం చేసేందుకు సమయస్పూర్తితో ప్రయత్నం చేస్తానని అన్నారు. దొండి రమణ మాట్లాడుతూ ఎలాంటి వర్గ బేధాలు లేకుండా పనిచేయాలని ప్రలోభాలకు తలొగ్గకుండా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జులు పింజా అభినవ్, కన్నం లక్ష్మణ్, ప్రసాద్, సన్నీ, గుంజల, సుమన్, వినోద్, నిశ్చయ, దీప్ దొండి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అబాసక్ పోటీలకు
సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మోర్తాడ్

తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్టు సరస్వతి విద్యానికేత్ పాఠశాల ప్రిన్సిపల్ నాగేష్ సోమవారం తెలిపారు. దొనకల్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఏడోతరగతి విద్యార్థి విహార్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు. విద్యార్థికి ప్రదోనోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, అబాకస్ శిక్షకులు, అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

కవితలు, కథల పోటీలకు ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో, నవ్య భారతి గ్లోబల్ విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో అంతర్జాతీస్థాయి సరస్వతి రాజ్ హరిదా తెలంగాణ భాషలో కవితలు కథల పోటీలకు సంబంధించిన కరపత్రాలను నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ప్రముఖ వైల్డ్ ఫొటోగ్రాఫర్, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. పోటీలో పాల్గొనే కవులు, కవయిత్రులు, రచయితలు తెలంగాణ భాషలోనే రచనలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మే 30 వ తేదీ లోపు ఘనపురం దేవేందర్‌కు తమ రచనలను పంపాలని కోరారు. పోటీల వివరాల కోసం 9030033331 నెంబర్‌కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. మొదటి ఉత్తమ కవితకు పదివేల రూపాయల నగలు బహుమతి, తరువాతి తొమ్మిది ఉత్తమ కవితలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పురస్కారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ 4న నిర్వహించే హరిదా రచయితల మహాసభలో కవి కథకుల సమ్మేళనంతో పాటు పురస్కారాల ప్రదాన సభ ఉంటుందని ఆయన వివరించారు. తెలంగాణ భాషలో మరింత సాహిత్యం రావాలన్న సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ భాషలో తొలి కవితా సంకలనాన్ని వెలువరించిన కవి పంచ రెడ్డి లక్ష్మణ, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్టు సిద్ధం

నవతెలంగాణ-ముప్కాల్

మంగళవారం నుండి అదిలాబాద్ జిల్లాలో జరిగే సీనియర్ పురుషుల 'ఇంటర్ డిస్టిక్ కబడ్డీ' ఛాంపియన్ షిప్ పోటీలకు 12 మంది క్రీడాకారులను సెలెక్షన్స్ చేసినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం'లో క్రీడాకారులకు కొత్తపల్లి రవి తనవంతుగా క్రీడా దుస్తులను అందజేశారు. కొత్తపల్లి రవికి స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు నునుగొండ అంజయ్య, పిడి రాజ్ కుమార్, నాయకుడు సంతోష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిద్ధ రమేష్, కార్యదర్శి నేర నర్సయ్య, 'ఊషఉ' క్రీడా జిల్లా అధ్యక్షులు ఏలేటి గంగాధర్, బద్దం నర్సారెడ్డి, ముస్కు నర్సయ్య, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మోతె గంగారెడ్డి, చైతన్య యువజన సంఘం సభ్యులు గద్దల గంగారాం, కనకయ్య, కొమ్ముల నర్సయ్య, సంజీవ్ థామస్ పాల్గొన్నారు.

నిజామాబాద్ నుంచి భీమ్‌గల్‌కు బస్సు నడపాలి

- ఏటి కాలువ నీళ్లు అదనంగా అదనంగా మూడు రోజులు ఇవ్వాలి
- గుట్ట మీది సీసీ రోడ్డు సాంక్షన్ చేయాలి
- ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేను కలిసిన చింతలూరు గ్రామస్తులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. చింతలూరు గుట్ట మీదికి సీసీ రోడ్, నిజామాబాదు నుండి చింతలూరు మీదుగా బీంగల్‌కు బస్ సౌకర్యం మరియు ఏటికాలువ నీళ్ల అదనంగా మూడు రోజులు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అందుకుగాను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ పీడీసీ సభ్యులు తిరుపతి రెడ్డి, ప్రసాద్ ,రవి నర్సయ్య శంకర్, బుజ్జన్న ,మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పి గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ జలెందేర్, కాంగ్రెస్ నాయకులు జి చిన్న రెడ్డి గడ్డం శ్రీనివాస్ ఎన్ లింబాద్రి పాల్గొన్నారు

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను వారి కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన పల్లె గంగారెడ్డి కి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు. అంతేగాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు. బోర్డు విధి విధానాలు, డైరెక్టర్లు, సభ్యుల ఎంపిక తదితర కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడంపట్ల ధన్యవాదాలు తెలియజేశారు. వారితోపాటు జగిత్యాల జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.


మంత్రిని సన్మానిస్తున్న పల్లెగంగారెడ్డి

పండుగని కూడా వ్యాపారంలా మార్చుకుంటున్న విద్యాసంస్థలు :టీయన్‌విఎస్

నవతెలంగాణ-బాల్కొండ

విద్యాసంస్థలు పండుగని కూడా వ్యాపారంలా మార్చుకుంటున్నారని తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ అన్నారు. సోమవారం బాల్కొండ మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వసంత పంచమి పేరుతో ఆర్మూర్ డివిజన్‌లో ఉన్న విద్య సంస్థలు ఉచిత అడ్మిషన్ అంటూ విద్యార్థుల తల్లితండ్రులను మభ్యపెడుతున్నారని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తుగా అడ్మిషన్ ప్రక్రియ ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ప్రయివేటు విద్య సంస్థలు ఎన్ని అక్రమాలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి, మండలాల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉంటున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వెంటనే విద్య శాఖ అధికారులు వీటిపై స్పందించి ప్రలోభాలకు గురిచేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దిలీప్, సాయి, కిషోర్, వికాస్, ఆదిత్య లు పాల్గొన్నారు.

19 ఏళ్లలోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

- జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయ నూలి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంను కలెక్టర్, జిల్లామెజిస్ట్రేట్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సమన్వయ జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారినీ , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ఫిబ్రవరి 10 న జిల్లా వ్యాప్తంగా 1-19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్ , బి.సి వెల్ఫేర్ , మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు, కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని తెలియజేసి, పాఠశాల ప్రార్థన సమయంలో , ఎస్ఎంసి సమావేశాల్లో, అంగన్వాడి మదర్స్ కమిటీ సమావేశాల్లో, న్యూట్రిషన్ డే కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి మంచిదని, ఈ మాత్ర వల్ల నులిపురుగులను, రక్తహీనతను నిర్మూలించి, పోషకాహార గ్రాహ్యతను, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని పెంచుతుందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో చేతుల శుభ్రతపై తెలపాలని, వీధుల్లో దొరికే చిరుతిళ్లను తినకుండా నిషేధించాలని, భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి తీసుకోనే విధంగా ప్రార్థన సమయంలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎవరైనా పిల్లలు అనారోగ్యం కారణంగా కానీ మరి ఏ ఇతర కారణాల వల్ల ఐన అల్బెంజోల్ మాత్రలు ఫిబ్రవరి 10న వేసుకోనట్టయితే మాప్ అప్‌డే అనగా ఫిబ్రవరి 17న తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా 100శాతం విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉన్న రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పాఠశాల, కళాశాలకు వెళ్లాలని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అంకిత్, రెవిన్యూ కిరణ్ కుమార్, డిఆర్‌డిఓ సాయ గౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, మెప్మా పీడీ రాజేందర్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓలు డాక్టర్ రమేష్ , డాక్టర్ రాజు , డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పిఓ డాక్టర్ వినీత్ , జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి నాగోరావు, విద్యాశాఖ నుండి విజయభాస్కర్,ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్, డిహెచ్ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ వెంకటేశం, ఆర్.బి. స్.కె సిబ్బంది, పాల్గొన్నారు.


నులిపురుగుల నివారణ వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

- ఏసీపీ వెంకటేశ్వ ర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని మినీ స్టేడియం , జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ క్రీడా మైదానంలో జరిగిన 11వ సీనియర్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమం సోమవారం ముగిసింది. ముఖ్య అతిథులుగా ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు విచ్చేసి గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలలో రాణించాలని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో వచ్చే సంవత్సరం కూడా విజయం సాధించాలని ఓటమి చెందిన క్రీడాకారులు వచ్చే సంవత్సరం విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు, మహిళలు అన్ని రంగాల్లో పట్టు సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కె శోభన్ బాబు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర ఒలంపిక్ అబ్జర్వర్ లింగన్న, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, రోటరీ అధ్యక్షులు రాజేష్, చార్టెడ్ అకౌంట్ రాజశేఖర్, టిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్, పిఆర్టియు జక్రాన్‌పల్లి మండల అధ్యక్షులు గోపి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వి మౌనిక, హెచ్ అనికేత్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉత్తమ క్యాచర్ గూగుల్ మమత నిజామాబాద్ జిల్లా క్రీడాకారిని ప్రత్యేక బహుమతిని అందుకుంది. ఫైనల్ మ్యాచ్లో నిజామాబాద్ జిల్లా జట్టు సిద్దిపేట జట్టుపై 6-0 పరుగుల తేడాతో విజయం సాధించి జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది, ద్వితీయ స్థానం సిద్దిపేట జట్టు నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్లో హైదరాబాద్ జట్టు అదిలాబాద్ జట్టుపై 10-01 పరుగుల తేడాతో గెలుపొంది హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది.



గెలుపొందిన జట్టుతో ఏసీపీ, అధికారులు, తదితరులు

5న ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట

నవతెలంగాణ-కంఠేశ్వర్

వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలంపాట ఈనెల 5న ఉంటుందని నిజామాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో దిలీప్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్ (బోర్గం-పి)లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేలంపాట వివరాలకోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్ ఆఫీస్ నందు సంప్రదించాలని తెలిపారు. ఏవైనా వివరాలకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్‌వో దిలీప్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది అని టౌన్ ఏడిఈ -3 పి.విరేశం సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వినాయకనగర్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఆర్య నగర్ 1 ఫీడర్ కు చెట్ల కొమ్మలు తగులుతున్నందున, ఆ చెట్ల కొమ్మలు క్లియర్ చేయనున్నట్టు తెలిపారు. ఈ సమయంలో గాయత్రి నగర్ రోడ్ నెంబర్ 1, 2 , 3 , 4 , 5, ఆకుల పాపయ్య కాలనీ, చింత చెట్టు మైసమ్మ, కాశీనగర్, సిద్ది వినాయక రోడ్, ఆర్యవైశ్య సంఘం, న్యాలకల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. అందుకు ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

- కెవిపిఎస్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవాడ చౌరస్తాలో బడ్జెట్ పత్రాలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈసందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లగా అంకెలు పెంచడం తప్ప ఖర్చులు చేయడంలేదన్నారు. రోడ్లు, భవనాలు, పార్కులు వీటీ అభివృద్ధికి దళితుల బడ్జెట్ ఖర్చు చేశారని, దీంతో దళితులకు అన్యాయం జరిగిందన్నారు. దళితుల విద్యా వైద్యం ఉపాధి మంచినీటి కోసం ఖర్చు చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదన్నారు. కావున దేశవ్యాప్తంగా సబ్ ప్లాన్ నిధులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లవాల నరసయ్య, సంపల్లి సతీష్, బి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

టైరు పేలి చెట్టును ఢీకొన్న ప్యాసింజర్ ఆటో

నవతెలంగాణ - మెండోర

ముప్కాల్ నుండి మెండోర వెళుతున్న ప్యాసింజర్ ఆటో టైర్ ప్రమాదవశాత్తు పేలి చెట్టును ఢీకొంది.ఈ ఘటన బుస్సాపూర్ నుండి మెండోర వెళ్తున్న మార్గంలో చోటుచేసుకుంది. ముప్కాల్ గ్రామం నుండి సావెల్ గ్రామానికి వెళుతున్న క్రమంలో ప్యాసింజర్ ఆటో బుస్సాపూర్ గ్రామం దాటిన తరువాత మెండోర గ్రామం దగ్గర ప్రమాదవశాత్తు ఆటో టైర్ పేలి చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న ఆరుగురు ప్యాసింజర్ లకు స్వల్ప గాయాలైనట్లు స్థానికుల ద్వారా సమాచారం. క్షతగాత్రులను ప్రథమ చికిత్స కొరకు స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- నిజామాబాద్ డివిజన్ యూనిట్ మలేరియా అధికారి గోవర్ధన్

నవతెలంగాణ-మాక్లూర్

ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిజామాబాద్ డివిజన్ యూనిట్ మలేరియా అధికారి గోవర్ధన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని డెంగ్యు పాజిటివ్ కేసు విసిట్ చేసి ఇంటి పరిసరాలు అన్నీ పరిశీలించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్ కలిసి కాలనీలో డ్రైనేజీలని, ఇంటింటి పరిసరాలని శుభ్రం చేయించారు. అక్కడక్కడ కనబడుతున్నటువంటి కంటైనర్స్, చెడిపోయిన వస్తువులు తొలగిస్తూ ప్రజలకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగిస్తూ స్ప్రే చేయించారు. ప్రతి ఇంట్లో ఇండోర్ స్ప్రే పైరత్రం, డ్రైనేజీలు, మురికి కాలువల పైన టేమిఫాస్ స్ప్రే చేయించారు. కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది, పర్యవేక్షణ సిబ్బంది సుధాకర్ ఏఎన్ఎం కమల, ఆశాలు శిరీష, జయషీలా, జ్యోతి, కరీమా, శిరీష పాల్గొన్నారు


డ్రెయినేజీలో మందుస్ప్రే చేయిస్తున్న అధికారి

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - బాల్కొండ

మండల కేంద్రంలోని పురాతన చరిత్ర గల సయ్యద్ షా ముల్తానీ బాదుషా ఖాద్రి దర్గాలో ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల ఐదు నుండి రెండు రోజులపాటు జరిగే సందల్, ఉర్సు, ఊరేగింపులకు ఎప్పటిలాగే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, దానికోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వంశపారంపర్య ధర్మకర్త సయ్యద్ అర్షద్ పాష తెలిపారు. 500 సంవత్సరాల నుండి ఈ దర్గా షరీఫ్ ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిందని స్థానిక నాయకులు సయ్యద్ మజారుద్దీన్, యూనుస్, సయ్యద్ ఫయాజ్ అలీ తెలిపారు.

ఈవీఎం గోడౌన్ సందర్శన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, సీసీ టీవీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో నరేంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు గంగాధర్ మృతి

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని నరేంద్ర కాలేజ్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ప్రొఫెసర్ గంగాధర్ (64)సోమవారం పరమపదించారు. ఈయన స్వగ్రామం మండలంలోని గోవింద్ పెట్.కొద్ది రోజులుగా క్యాన్సర్‌తో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచారు. వారి స్వగృహంలో ఆయన పార్థీవ దేహాన్ని ఉంచారు. ఈ సందర్భంగా పట్టణ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు.

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి

- ఏపిఎం, టిజిబి మేనేజర్ సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను నిర్ణీత వాయిదాల మేరకు సకాలంలో చెల్లించాలని ఐకెపి ఎపియం కుంట గంగాధర్, కోనా సమందర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనసముందర్‌లో నిర్వహించిన బ్యాంకు రికవరీ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కొన సముందర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో ఇనాయత్ నగర్, నర్సాపూర్, కోనాసమందర్ గ్రామాల మహిళా సంఘాలు రుణాలు తీసుకొని సరైన రీతిలో చెల్లింపులు చేస్తున్నాయని అన్నారు. అయితే అక్కడక్కడ ఒకటి రెండు సంఘాలు బకాయి పడడం విచారకరమని బ్యాంకు మేనేజర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. రికవరికి దేశవ్యాప్తంగా తెలంగాణ మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అయితే ఒకటి రెండు సంఘాలు కూడా బకాయి ఉండరాదని,ఆ సంఘాలు కూడా సకాలంలో తమ బకాయిలను చెల్లించాలని కోరారు. అర్హత ఉన్న ఒక్క మహిళ సంఘానికి రూ.20 లక్షల వరకు రుణం అందించడం జరుగుతుందని, ఇంకా రుణం కావాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాలు, బ్యాంకు అధికారులకు ప్రతినెల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో సంఘాలకు రావాల్సిన రుణాలతోపాటు చెల్లింపులు తీరును కూడా పరిశీలించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ బ్యాంకు, మహిళా సమాఖ్య పాలకవర్గం సభ్యుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించిందన్నారు. బ్యాంకు పరిధిలో రెండు, మూడు సంఘాలు మాత్రమే బకాయిలో ఉన్నాయని, వీరిని ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో మరింత బకాయిలు పెరగకుండా చూడాల్సిన బాధ్యత మహిళా సంఘ పాలకవర్గంతో పాటు సిబ్బందిపై ఉందన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ, రుణ బీమా వంటి అన్ని రకాల సౌకర్యాలను అందుకోవాలని, అందుకు ఏ ఒక్కరు కూడా బకాయి లేకుండా సకాలంలో చెల్లించాలని ఏపీఎం సూచించారు. కార్యక్రమంలో కొనసముందర్ క్లస్టర్ సిసి వర్దం శ్రీనివాస్, గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహం పై దాడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహంపై దాడి చేసి నిర్వాహకురాలిని, బాధిత మహిళలను, విటుడిని, నగదు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి సోమవారం తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతి నగర్‌లోని వ్యభిచార గృహంపై రైడ్ చేశారు. ఈ దాడిలో ఒక నిర్వాహకురాలిని, 3 బాధిత మహిళలను 1విటుడు, నగదు 3660 రూపాయలు, నాలుగ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్ఓకి అప్పగించామని తెలిపారు.

శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు మాజీ ఎంపీపీ విరాళం


విరాళం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
హిందూ సామ్రాట్ శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి విరాళం అందజేశారని అంజనీ భారతమాత యువసేన అధ్యక్షుడు రమేష్ రావు తెలిపారు. మాజీ ఎంపీపీ తనవంతుగా 50 వేల రూపాయలు విరాళం ఇచ్చినట్టు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ యువత శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తును సంపాదించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రమేష్‌రావు, శ్యామ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, సాయిబాబా గౌడ్, గంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ దేవాలయాలకు విరాళం


విరాళం అందజేస్తున్న సంపత్‌గౌడ్

నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట్ మండలంలోని రాంపల్లి స్కూల్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత దేవాలయాల అభివృద్ధి కోసం జిల్లా గ్రంథాలయా సంస్థ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్ 40 వేల విరాళాన్ని అందించారు. సోమవారం ఆయన సేవలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయాల ప్రారంభోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరశురాం తాండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించి.. పరిష్కరించండి

- కామారెడ్డి ప్రజావాణిలో 80 ఫిర్యాదులు
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ అర్జీదారులు వారి సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. 80 ఫిర్యాదులు అందాయని వివరించారు. అందులో భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు మంజూరు, సదరం సర్టిఫికెట్, తదితర సమస్యలపై అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన శాసన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అధికారులను నోడల్ అధికారు లుగా నియమించామని, ఆయా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకమునకై ఉద్యోగుల వివరాలు సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ.. ఎం.ఎల్.సి. ఎన్నికల మాడల్ కోడ్ వచ్చినందున ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార సామగ్రి, రాజకీయ నాయకుల ఫోటోలు కలిగిన పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. త్వరలో ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా రాజేందర్‌రెడ్డి ఉద్యోగ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఇదివరకు ఈయన వరంగల్‌లో అడిషనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. కామారెడ్డిలో కమిషనర్‌గా పనిచేసిన స్పందన సంగారెడ్డి మెప్మాలో ఈఓగా విధులు నిర్వహించి ఇక్కడికి వచ్చారు. తిరిగి అదే స్థానానికి తిరిగి వెళ్లారు. స్పందన కామారెడ్డిలో మున్సిపల్ కమిషనర్‌గా రెండు నెలలు కూడా పూర్తిగా విధులు నిర్వహించలేదు.

నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

- ఎంపీడీవో రఘురాం

నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)
నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రఘురాం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణకు సూచించారు. సోమవారం రాజంపేట్ మండలంలోని తలమడ్ల గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు. 100శాతం ఇంటి పన్ను వసూలయ్యే విధంగా చూడాలని, నర్సరీలో మొక్కలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ రజిత, పంచాయతీ సిబ్బంది, తదితరులున్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

- ఎస్సై పుష్ప రాజ్

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)
అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని రాజంపేట్ మండల ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. సోమవారం తెల్లవారుజామున అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుకను లేత మామిడి తాండా నుంచి వేరే గ్రామాలకు సరఫరా చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేయగా నడిపి తండాకు చెందిన వ్యక్తిని, ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ సురేష్, చరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాణప్రతిష్ట మహెూత్సవంలో ఎమ్మెల్యే


ఆలయ ప్రాణప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్
మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి పక్కన నూతనంగా శ్రీశ్రీశ్రీ అపురూప అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాణప్రతిష్ట మహెూత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల క్రితం ఈ ఆలయానికి వచ్చినప్పుడు నా వంతుగా అయ్యప్ప స్వామి సేవ చేస్తానని హామీనిచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం నా వంతుగా సేవ చేశానని అన్నారు. గుడికి సంబంధించిన ఎటువంటి సహాయమైనా చేస్తానని తెలియజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. సదాశివనగర్ ఎస్సై రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- రాష్ట్ర డైరెక్టర్ సలీం

సమాచార హక్కు చట్టంపై ఉచిత శిక్షణ



ఉచిత శిక్షణలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి
సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ సలీం సూచించారు.కామారెడ్డి పట్టణంలోని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ప్రాంతీయ కార్యాలయం విద్యానగర్ కాలనీ కామారెడ్డిలో సమాచార హక్కు చట్టం 2005పైన ఉచిత శిక్షణ తరగతులను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలై దాదాపు 20 సంవత్సరాలు పూర్తవుతున్నా ప్రజలలో ఈ చట్టంపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. చాలావరకు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు సమాచార హక్కు చట్టం 2005పైన పూర్తిగా అవగాహన లేకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. గత ప్రభుత్వాలు ఈ చట్టాన్ని పూర్తిగా అణగదొక్కాయని, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ మహిళ అధ్యక్షురాలు కుమారి షబానా బేగం మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం దరఖాస్తు విధానం సెక్షన్ 6 (1) మొదటి అపీల్ సెక్షన్ 19 (1), రెండవ అపీల్ సెక్షన్ 19 (3) సమాచారాన్ని ఇవ్వని అధికారులకు సెక్షన్ 18 (1)రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే ప్రతిరోజు రూ.250 చొప్పున 25 వేల వరకు సంబందిత అధికారికి జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఉంటుందని గుర్తుచేశారు. శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవీ భాస్కర్, జిల్లా ప్రతినిధులు మొహమ్మద్ అన్వర్ గౌరీ, ఇక శ్రీనివాస్, చాకలి లింగం, కామారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఎస్.జమున, జరీనా నౌసీన్, సఫియా, రాబియా బేగం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హిందీ ఒలంపియాడ్ పోటీల్లో ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు పతకాలు


సాధించిన పతకాలతో విద్యార్థులు

నవతెలంగాణ-గాంధారి
మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు 2024 నవంబర్ నెలలో జరిగిన జాతీయ హిందీ ఒలింపియాడ్ విజేతలకు స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ చంద్ర సీర్వి బహుమతులు పంపిణీ చేశారు. ఈ ఒలింపియాడ్ పోటీలకు హిందీ ఉపాధ్యాయురాలు జ్యోతి చావాలా ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. అంతర్జాతీయ హిందీ ఒలంపియాడ్ పోటీలలో ఏకలవ్య విద్యార్థులు 5 బంగారు, 6 వెండి, 2 కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు పతకాలను అందజేశారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా దిగంబర పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేశారని అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు నిలిపివేయాలి


జెడ్పీ సీఈవో చందర్ నాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న మాజీ జెడ్పీటీసి

నవతెలంగాణ-దోమకొండ
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భవన నిర్మాణాలను పనులను నిలిపివేయాలని కోరుతూ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమసీల్దార్ సంజయ్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌కు, జడ్పీ సీఈఓ చందర్ నాయక్‌కు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ నివాసం వద్ద ఆయనకు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో దోమకొండ సమితిగా ఉన్నప్పుడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు స్వాతంత్ర్య సమరయోధుల శిలాఫలకం నిర్మాణం చేశారని, ప్రస్తుతం ఆ ఖాళీ స్థలంలో శిలాఫలకం తొలగించి, నిబంధనలకు విరుద్ధంగా రెండు దుకాణ సముదాయం భవన నిర్మాణాల కోసం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వాటిని వెంటనే నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా అధికారులకు, మండల అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ భవన నిర్మాణాలతో మండల పరిషత్ కార్యాలయం ముందు పార్కింగ్ కోసం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రస్తుతం, భవిష్యత్తులోనూ అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు సహకరించాలని కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసిల్దార్ రహీముద్దీన్ సోమవారం తెలిపారు. ఉదయం పదిన్నర గంటల నుంచి రెండు గంటల వరకు జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీఓ సవిత రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, వ్యవసాయ శాఖ అధికారి నరసింహులు, ఏపిఎం మనోహర్, ఇన్చార్జి ఏపివో కిషన్ గౌడ్, పశువైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నట్టు తెలిపారు.

ఏఈ ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం


ఉద్యోగం సాధించిన అభ్యర్థిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-గాంధారి
మండలంలోని చద్మల్ తండాకు చెందిన బస్సీ జ్ఞానేశ్వర్ ఏఈ టౌన్ ప్లానింగ్ ఉద్యోగాన్ని సాధించాడు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఫలితాలలో జ్ఞానేశ్వర్ ఈ ఉద్యోగం సాధించడంతో. దీంతో బీర్మల్ తాండా మాజీ సర్పంచ్ గోలి దర్బార్ తండా వాసులతో కలిసి జ్ఞానేశ్వర్‌కు ఘనంగా సన్మానించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతి సౌకర్యాలు కల్పించాలి


సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)
రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను సోమవారం ఆదేశించారు. గ్రామాలలో ఎలాంటి రాజకీయ ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, ధరణికి సంబంధించి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో అనిల్ కుమార్, ఎంపీఓ శృతి, ఎంపీడీవో రఘురాం, మిషన్ భగీరథ ఏఈ రజిత, ఏపీఎం సాయిలు, ఐసిడివో సూపర్వైజర్ హైమావతి, ఏపీవో సక్కుబాయి, ఎక్సైజ్ కానిస్టేబుల్ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా లాగే కూలి బీమా ప్రవేశపెట్టాలి

- దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్

నవతెలంగాణ-కామారెడ్డి(బీబీపేట్)
ఉపాధి హామీ కూలీలకు పనివద్ద ప్రమాద బీమాను రెండు లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని, ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకు సగటున 600 రూపాయల కూలి అందించాలని, ఉపాధి హామీ కూలీలకు భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఇచ్చే రైతు బీమా మాదిరిగా ఉపాధి హామీ కూలీకి కూలీ బీమా ప్రవేశపెట్టాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో జాతీయ 19వ గ్రామీణ ఉపాధి హామీ కూలీల దినోత్సవ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ మాట్లాడారు. కూలీలకు ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని, కూలీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న రెండు లక్షల ప్రమాద బీమాను 10 లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ కూలీకి 600 వేతనాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా మహిళా నాయకులు ముక్క సరోజ, రాష్ట్ర నాయకులు భీమ్ శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వర దేవాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న గ్రామపెద్దలు

నవతెలంగాణ-తాడ్వాయి
మండలంలోని కరడపల్లి గ్రామంలో సోమవారం రాజేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు గ్రామపెద్దలు తెలిపారు. వసంత పంచమి దినోత్సవం సందర్భంగా వేద పండితులు తెలిపిన సమయానికి ఆలయ నిర్మాణం కోసం పూజా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిర్మాణం త్వరలోనే చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి


వైద్య పరీక్షలు చేస్తున్న మెడికల్ అధికారిణి

నవతెలంగాణ-భిక్కనూర్
విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని మెడికల్ అధికారి దివ్య తెలిపారు. సోమవారం మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది సతీష్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు

నవతెలంగాణ-భిక్కనూర్
మద్యం సేవించి వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఆదివారం రాత్రి మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. వాహనదారులు సరైన వాహన పత్రాలు, హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. సోమవారం సరైన పత్రాలు లేని 15 వాహనదారులకు జరిమానాను విధించినట్లు పోలీసులు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు

- ఎస్సై ఆంజనేయులు

నవతెలంగాణ-భిక్కనూర్
పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు సోమవారం బైండోవర్ చేసినట్టు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 9 గంటలకు పోలీస్ సిబ్బంది తమ విధుల్లో భాగంగా తిప్పాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా వారి డ్యూటీకి ఆటంకం కలిగించి ఫోన్‌లో వీడియో తీసి, పోలీసు వారు అరెస్టు చేయడానికి వచ్చారని తప్పుడు ప్రచారం చేసి, వీడియోను వైరల్ చేసిన గ్రామానికి చెందిన ప్రభాకర్, నరేష్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రాలీ ఆటో యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధ రామేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం అధ్యక్షుడిగా సత్యనారాయణ, క్యాషియర్ నాగరాజు, ఆటోలో ఇంచార్జ్ రాజు, నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. ట్రాలీ ఆటో డ్రైవర్ల కార్మికులకు అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-ముప్కాల్

సమగ్ర కులగణన-2024 నిర్వహించిన ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే తమ తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముప్కాల్ ఎంపీడీవో నరేష్ ఆనంద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం సరికాదన్నారు. రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, అదేవిధంగా సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్‌లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు రఘు, ప్రభాకర్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన జెంటిల్ కిడ్స్ విద్యార్థిని

నవతెలంగాణ-ఆర్మూర్



విశ్వం ఎడుటెక్ హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో కటకం పల్లవి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచి ప్రతిభ కనపరచినట్టు జెంటిల్‌కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పల్లవికి అభినందనలు తెలుపుతూ వచ్చే సంవత్సరం జాతీయ స్థాయికి వెళ్లే విధంగా సన్నద్ధం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

- క్రీడా పోటీలు ప్రారంభించిన ఎస్ఐ చిరంజీవి



క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ చిరంజీవి

నవతెలంగాణ-నందిపేట్

నియో లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో మార్చిలో జరిగే అన్యువల్ డే ని పురస్కరించుకొని తేజస్ స్పోర్ట్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన నందిపేట్ ఎస్సై చిరంజీవి క్రీడా జెండా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడాకారులు క్రీడాజ్యోతి తీసుకొని ప్రాంగణమంతా తిరిగి వచ్చి ఎస్ఐకి క్రీడాజ్యోతిని అందించారు, ఆయన క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వర అని చెబుతూ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే" అని చెప్పారు. గెలుపు ఓటములు ఉన్నప్పుడే ఆట ఉంటుంది కాబట్టి రేపటి గెలుపుకు నాంది అని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వడ్డెర వృత్తి దారులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు పిలుపు

వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, వడ్డెరసంఘం నాయకులు

నవతెలంగాణ కంఠేశ్వర్

వడ్డెర వృత్తిదారులు ఉద్యమాలకు సిద్ధం కావాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ హన్మంతుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారాయని కానీ సంక్షేమం కోసం ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని, పనులు కోల్పోయి పట్టణాలకు వలసలు వెళుతున్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కంకర క్వారీలను సొసైటీలకే ఇవ్వాలని బ్యాంకులు ఎలాంటి షరతులు లేకుండా మిషన్లు కొనడానికి రుణాలు సబ్సిడీ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత, చేనేత కార్మికులకు ఇచ్చే విధంగా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని పేదలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ముఖ్య సలహాదారు పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టి బడ్జెట్లో నిధులు కేటాయించాలని చేతివృత్తిదారులను రక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇడగొట్టి ఒడ్డెన్న, జిల్లా ఉపధ్యక్షుడు బండారి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ముద్దంగుల రవి, సిర్ప చిన్నయ్య, కొమ్రే రాజేష్ గోగుల ఎర్ర సాయులు, గోవుల పొట్టెన్న, కంది ఎల్లయ్య, వేముల పెద్ది రెడ్డి, ఒళ్లేపు గంగాధర్, సురా నారాయణ, సంపంగి నడిపి సాయిల్, సంపంగి సాయిల్, సంజు, రమేష్, శేఖర్, శము, బొడసు లచయ్య,ఈ గంగారాం, పల్లపు నర్సయ్య కోమిరే పులిరాజు రాములు, ఉప్పు నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హర్షించదగ్గ విషయం

- దుబాయ్‌లో ఈరవత్రిని కలిసి ఆనందం వ్యక్తంచేసిన గల్ఫ్ కార్మికులు



నవతెలంగాణ-ఏర్గట్ల

గల్ఫ్ వలస కార్మికుల బాధలు తెలుసుకునేందుకు దుబాయ్‌కి వెళ్ళిన తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ను బాల్కొండ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ వలస కార్మికులు ఆడేం ప్రతాప్ ముదిరాజ్ (తాళ్ళ రాంపూర్), రఘు(తిమ్మాపూర్) , సతీష్(మెండోరా), సురేష్ కాసర్ల కలిసి గల్ఫ్ కార్మికుల సాధక, బాధకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల కోసం జీఓ నంబర్ 21 ని తీసుకువచ్చిందని, దీని ప్రకారం గల్ఫ్‌లో మరణించిన కార్మికులకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్కకు, ఈరవత్రి అనిల్‌కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. గల్ఫ్ వలస కార్మికులకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈరవత్రి అనిల్ ప్రభుత్వం తరపున హామీని ఇవ్వడం సంతోషం కలిగించిందని తెలిపారు. గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాలకు జీఓ నంబర్ 21 ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ-మోర్తాడ్

థర్డ్ తెలంగాణ స్టేట్ పోలీస్ గేమ్ సైన్స్ స్పోర్ట్స్ మీట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ గణేష్‌ను స్థానిక ఎస్సై విక్రం అభినందించారు. మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన గణేష్ కరీంనగర్‌లో జరిగిన పోలీస్ గేమ్ అండ్ స్పోర్ట్స్ మీట్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు. బ్రాంజ్ మెడల్ సాధించిన గణేష్‌ని సన్మానిస్తూ స్థానిక పోలీసులు అదరూ అభినందించారు

8 మంది ఎంపీలున్నా.. నిధులు సాధించడంలో సున్నా

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై తీవ్ర వివక్ష
- బడ్జెట్ కేటాయింపులపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన
- ప్రధాని దిష్టిబొమ్మ దహనం



ఆర్మూర్‌లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్‌నాయకులు

నవతెలంగాణ-విలేకరులబృందం

ఆర్మూర్:కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జితో పాటు మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ మారా చంద్ర మోహన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా బడ్జెట్ ప్రవేశపెడితే తెలంగాణ ప్రాంత బిజెపి ఎంపీలు ఉండి ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. ఎనిమిది మంది ఎంపీలు గెలిచి, ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. అయిన కూడా ఎంపి అరవింద్ గతంలో చెప్పినట్టు జిల్లాకు ఒక నవోదయ విద్యాలయం, మిలిటరీ, సైనిక్ స్కూల్స్ అని వాగ్దానం చేశారని, దాని గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని ప్రకటిస్తే నేనే తీసుకొచ్చిన అని చెప్పి ఇక్కడ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. ఎక్కడైతే బిజెపి ప్రభుత్వాలు ఉన్నాయో అక్కడే అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఎలక్షన్లు న్న బీహార్, ఢిల్లీకి అధిక బడ్జెట్ కేటాయించారన్నారు. అదిలాబాద్ కి రైల్వే లైన్ కోసం రూపాయి పెట్టలేదని, ఈ అరవింద ఆరు సంవత్సరాల నుంచి ఏం చేసిందంటే ఏంది గాడిద గుడ్డు అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాలను అభివృద్ధిలో సమానంగా చూడాలని హెచ్చరించారు. 11 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించారని, ముఖ్యమంత్రి, మంత్రులు గాని ఈ గడిచిన 14 నెలల్లో ఎన్నోసార్లు పోయి ప్రధానమంత్రిని, కేంద్రమంత్రులను అడిగి ఈ రాష్ట్రానికి నిధులు కావాలని అడిగారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని ప్రతి గ్రామంలో వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్ధపల్లి సాయి రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ సాయి బాబా గౌడ్, ఆర్మూర్, నందిపేట్ మక్లూర్,డొంకేశ్వర్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మంద మహిపాల్ , రవి ప్రకాష్, భూమేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇస్సపల్లి జీవన్, నిజామాబాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇంద్రుడు, డైరెక్టర్ డిసిసి డెలిగేట్ దేగం గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రామ్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నాభాయ్, లింగ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బాల్కొండ :మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం కాంగ్రెస్ నాయకులు భారత ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం పట్ల ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ జావిద్, యువజన విభాగం మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్, కార్యదర్శి సన్నీ యాదవ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, కిషన్ గౌడ్, సీనియర్ నాయకులు చాట్ల నరేష్, యూనుస్, షేక్ వహాబ్, చైని నగేష్, సయ్యద్ మజారుద్దీన్, కుందారపు శ్రీనివాస్, విద్యాసాగర్, దయాకర్ పాల్గొన్నారు.

ముప్కాల్:కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి మొండిచేయి చూపిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మలను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న, రాజ్ కుమార్, యూత్ అధ్యక్షులు ధనుష్ యాదవ్, శ్రీకాంత్, లోక సుభాష్, ప్రశాంత్, డిష్ రవి పాల్గొన్నారు.

మోర్తాడ్:జాతీయ రహదారి 63 బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు రూపాయి నిధులు మంజూరు ఇవ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు పిఎం నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టి బొమ్మలను సోమవారం దగ్ధం చేశారు. 8 మంది ఎంపీలు ఇద్దరు మినిస్టర్లున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయించడం పోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండల అధ్యక్షుడు రాములు అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం కక్ష సాధింపమని పతి రాష్ట్రానికి మంజూరు చేస్తున్న విధంగానే తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదో కేంద్ర మంత్రులు ప్రజలకు తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మైపాల్, రంజిత్, గోపి, మహేష్, గంగారెడ్డి, అశోక్ దేవేందర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల:మండల కేంద్రంలో,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి, నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు, ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, నాయకులు బద్దం లింగారెడ్డి, కురాకుల బొర్రన్న, ఓర్సు రాములు, జాకీర్, మునిమాణిక్యం అజయ్, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో..

కమ్మర్‌పల్లి:కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలంగాణపై చిన్న చూపు ఉందని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వద్ద 63 నెంబర్ పై జాతీయ రహదారిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు సరైన కేటాయింపులు లేకుండా తెలంగాణ పట్ల ఉన్న తమ వైఖరిని తేటతెల్లం చేశారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న రాష్ట్రానికి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఇది చాలా సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా నిధులను ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, ఉట్నూరి ప్రదీప్, దూలూరి కిషన్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



బాల్కొండలో..



మోర్తాడ్‌లో..



ముప్కాల్‌లో...

పాఠశాలల్లో అక్షరాభ్యాసాలు

పండుగగా వసంత పంచమి మహోత్సవం

నవతెలంగాణ - విలేకరుల బృందం

బాల్కొండ :మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారుల సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా స్కూల్ ఆవరణలో పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చేయించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం జ్ఞాన సరస్వతి దేవి దేవస్థానం బాసర నుంచి తీసుకువచ్చిన పలక, బలపం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ బొట్ల విజయలక్ష్మి చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవిన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తేజస్ విద్యానికేతన్‌లో..

జక్రాన్‌పల్లి:జక్రాన్ పల్లిలోని తేజస్ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో కలిగోట్, పడకల్, చింతలూరు, మనోహరాబాద్, అర్గుల్ మరియు జక్రాన్ పల్లి గ్రామాలలోని తల్లిదండ్రులతో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కరస్పాండెంట్ ఎమ్. శంకర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : పట్టణంలోని. శ్రీ భాషిత పాఠశాలలో, మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హై స్కూల్‌లో జ్ఞాన సరస్వతి జన్మదినం సందర్భంగా వసంత పంచమి వేడుకలు సోమవారం పాఠశాలల్లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాగర్ సరస్వతీదేవి వద్ద జ్యోతి వేలిగించి పూజ కార్యక్రమం ప్రారంభించారు.



బాల్కొండ :శాంభవి పాఠశాలలో..

కరెస్పాండంట్ ప్రసాద్ సలిమణి సుజాత శాస్త్ర పద్దతిలో పూజ కార్యక్రమం జరిపి, వసంత పంచమి అంటే వసంత రుతువు ప్రారంభం అని తెలిపారు. భారతదేశం లో కాశ్మీర్ , భాసరా లో సరస్వతి దేవి పుణ్యక్షేత్రాలు ఉన్నాయని తెలిపారు. నలంద స్కూల్ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని సరస్వతి మాతను ప్రార్థించారు. వసంత పంచమి సందర్భంగా 2025-26 సంవత్సరానికి సుమారు 70 కొత్త అడ్మిషన్లు కావడం శుభసూచకమని తెలిపారు. కొత్తగా అడ్మిషన్లు అయిన విద్యార్థులకు సరస్వతి మంత్రోపదేశం, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ భాషిత పాఠశాలలో..

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ శ్రీ పోలపల్లి సుందర్ శాస్త్రీయంగా సరస్వతీ దేవికి పూజ నిర్వహించారు. నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం, సరస్వతి మంత్రోపదేశం పండితుల సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్: మండలంలోని పురానిపేట్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు. రాస శ్రీనివాస్, విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు తమ పిల్లలను తీసుకొని వచ్చి అక్షరాభ్యాసం చేయించుకున్నారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పురోహితులు రాజేష్ బాసరలోని శ్రీ సరస్వతీ ఆలయస్త్ర నుండి తెప్పించిన కుంకుమతో సరస్వతి మాత విగ్రహం ముందు 60 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచిగా బోధిస్తున్నామని, స్కూల్‌కి వచ్చి విద్యా విషయంలో తల్లిదండ్రులు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పద్మ గంగయ్య ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాస శ్రీనివాస్. ఉపాధ్యాయ బృందం. విలేజ్ కమిటీ సభ్యులు. శ్రీనివాస్ గౌడ్. శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బుర్ర దేవేందర్ గౌడ్. పద్మ జగదీశ్వర్. పద్మ గంగయ్య. పద్మ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



ఆర్మూర్: నలంద పాఠశాలలో అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి అవసరం ఉన్నవారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని నిజామాబాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాదు వారి ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఉచిత సేవలందిస్తున్న విషయం మీకు విదితమే. వీరికి ప్రతి 20 రోజులకొకసారి రక్తం ఎక్కించడం అత్యవసరం. కావున ప్రాణాలను కాపాడటానికి స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ అనుమతి కూడా వచ్చిందని తెలిపారు.

నారాయణపేటలో యజ్ఞం, అన్నదానం, కళ్యాణం

నవతెలంగాణ-జక్రాన్ పల్లి

మండలంలోని నారాయణపేట గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం యజ్ఞం అన్నదానం కల్యాణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. వసంత పంచమి పురస్కరించుకొని వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారి కళ్యాణం, యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

ఎస్‌పిఎం అధికారులకు సన్మానం



అధికారులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ పట్టణ కేంద్రంలో పోస్టాఫీస్ కార్యాలయంలో ఉప తపాల అధికారిగా విధులు నిర్వహించి కామారెడ్డి పోస్టాఫీస్‌కు బదిలీ అయిన రాజేందర్‌రెడ్డి.. అలాగే భిక్కనూర్ పోస్టాఫీస్‌కి బదిలీపై వచ్చిన ఉప తపాల అధికారి శివాజీ నాయక్‌ను మండల గ్రామీణ బ్యాంక్ సేవా సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాలూరా ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్
బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన సాలూర మండలం తొలి ఎంపీడీవోగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌ను అధికారులు సాలూర తొలి ఎంపిడిఓగా నియమించారు. ఈ బోధన్ ఉమ్మడి మండలం ఎంపీడీఓగా వ్యవహరించిన బాలగంగాధర్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం నూతన ఎంపీడీఓ శ్రీనివాస్ వివిధ శాఖల ఉద్యోగుల వివరాలను వారి పరిచయాలను తెసుకున్నారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జి డీఎల్‌పీఓ మధుకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి



పిట్లం : సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



కామారెడ్డి : అక్షర పాఠశాలలో అక్షరాభ్యాసం..



మద్నూర్‌లో..

- పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం
- పలుచోట్ల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-విలేకరుల బృందం
పిట్లం : మండల కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని యజ్ఞ యాదాదులతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సరస్వతి మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు ఆనంద్ పంతులు 50 మంది విద్యార్థులు, 100 మంది తల్లిదండ్రులు, 30 మంది ఇతరాత్ర విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కాగా ముఖ్య వక్తగా పాల్గొన్న కోట రాజులు సెట్ వసంత పంచమి విశిష్టతను, పాఠశాల ఏర్పాటు విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్వత్ సమితి కన్వీనర్ ఉడుగుల రాముసెట్, ఆచార్యులు, పాఠశాల ప్రబంధకారిణి, వక్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర పాఠశాలలో..
కామారెడ్డి : వసంత పంచమి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అక్షర పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం వేద పండితుల చే సరస్వతి పూజ, హెూమం జరిపిన అనంతరం చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లోకేష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆయతి సంగీత రెడ్డి, పాఠశాల చైర్మన్ అశోక్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి పూజలు..
రాజంపేట్ (భిక్కనూర్) : రాజంపేట్ మండలంలోని శివాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గల సరస్వతి విగ్రహానికి సోమవారం వసంత పంచమి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగజ్యోతి, భవిత, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, దేవిరెడ్డి, సతీష్ రెడ్డి, విద్యార్థులున్నారు.

బాదం ఆకుపై సరస్వతి చిత్రం

- కళాకారుని ప్రతిభ



నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చిత్ర లేఖ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాస బాల్ కిషన్ సోమవారం వసంత పంచమి సందర్భంగా బాదాం ఆకుపై సరస్వతి అమ్మవారు చిత్రాన్ని రూపొందించి వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రాన్ని చూసినవారు బాల్ కిషన్‌కు అభినందనలు తెలిపారు.

మద్నూర్ : సకల కళల స్వరూపిణి సరస్వతీ మాతనేనని సంగీత సాహిత్య నృత్యాలకు భారతియే మూలమని ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్, ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, సంస్కృతోపన్యాసకులు. బి.వెంకట్ పేర్కొన్నారు. మాఘశుద్ధ పంచమి రోజున పంచమి కార్యక్రమాలను తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపాల్ సుమన్, కవి వెంకట, ఉప సంక్షేమాధికారి నరహరి ప్రసాద్, అధ్యాపకులు సంతోష్, గోవింద్, గంగాప్రసాద్, దత్తాత్రేయ, శివకళ, ప్రవీణ్, సంజీవ్, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సిఐ సంపత్ కుమార్



అవగాహన కల్పిస్తున్న సీఐ సంపత్‌కుమార్

నవతెలంగాణ-దోమకొండ
శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ సంపత్ కుమార్ అన్నారు. దోమకొండ మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున గ్రామంలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు ఎదురైతే, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఓటిపి చెప్పాలని అడిగితే ఎవరికీ సమాచారం అందించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ ఆంజనేయులు, ఏఎస్ఐలు సుబ్రహ్మణ్యచారి, జానీ భాష పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

10 వరకు సార్వత్రిక పరీక్ష ఫీజు చెల్లింపులు

నవతెలంగాణ-బోధన్
సార్వత్రిక పరీక్ష ఫీజును ఫిబ్రవరి 10వ తేదీవరకు రూ.50 అపరాధ రుసుముతో చెల్లించడానికి ప్రభుత్వం గడువు పొడిగించిందని.. కావున ఓపెన్ స్కూల్ విధానంలో పది, ఇంటర్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్ష ఫీజును సకాలంలో చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కందకుర్తి త్రివేణి సంగమం కిటకిట

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వసంత పంచమిని పురస్కరించుకొని భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి సుదూర ప్రాంతాల నుంచి వాహనాలపై భక్తులు విచ్చేసి పుణ్య స్థానాలను ఆచరించారు. కందకుర్తి గోదావరి నదిలోనూ రాతి శివాలయం నీటితో మునిగి ఉండడంతో తీరంలోనున్న పుష్కర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్
మండలంలోని హండేకేలూర్ గ్రామంలో సోమవారం జరిగిన మాజీ ఎంపీటీసీ విజయ్ సోదరుడి కుమార్తె వివాహ వేడుకలో జుక్కల్ ఎమ్మెల్యే తోటాలక్ష్మి కాంతారావు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, జుక్కల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ దేశాయ్, మద్నూర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దరాస్ సాయిలు, మాజీ ఎంపిటిసి విజయ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాముల పడిపూజ

నవతెలంగాణ-మద్నూర్
మండలంలోని మేనూర్ గ్రామంలో కామారెడ్డి జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షులు అంజన్నప్ప స్వామి ఇంట్లో ఘనంగా శివ స్వాముల పడిపూజను సోమవారం నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి జుక్కల్, బాన్సువాడ, బోధన్, నియోజకవర్గాల నుంచి శివ స్వాములు హాజరయ్యారు.

మొక్కలు నాటుడు.. నరుకుడు

నవతెలంగాణ-రెంజల్
హరితహారంలో భాగంగా మండలంలోని రోడ్డుకిరుపక్కల మొక్కలు నాటాలని ఆదేశాలు రావడంతో ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుకు ఇరుపక్కల నాటినా.. మొక్కలు పెద్దవి కావడంతో అవి కరెంటు తీగలకు తగిలి తరచుగా విద్యుత్ అంతరాయం కలుగుతోంది. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేస్తున్నారు. గతంలో కూలీల చేత నాటిన మొక్కలను విద్యుత్ తీగల కింద నాటడం వల్లే వాటిని తరచుగా నరకవలసి వస్తుందని విద్యుత్ సిబ్బంది పేర్కొంటున్నారు. ముందుగానే కరెంటు తీగల కింద మొక్కలు నాటకుండా కొద్ది దూరంలో నాటితే నరికివేత ఉండేది కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



రోడ్డుకు ఇరువైపులా చెట్లను నరికివేసిన దృశ్యం

దోమల బెడదను అరికట్టాలి

- మున్సిపల్ మేనేజర్‌కు వినతి

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలోని దోమల బెడద ఎక్కువైందని దాంతో జనం దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున దోమల నియంత్రణకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రవిశంకర్ గౌడ్, తోఫిక్‌ఖాన్ ఇంచార్జి మేనేజర్ సుజాతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతి వార్డులో దోమల బెడద విపరీతంగా పెరిగిందని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే దోమకాటుతో ప్రజలు డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్, లాంటి విషజ్వరాల బారినపడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్తూ.. వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారని అన్నారు. బోధన్ పట్టణంలోని 38వ వార్డులలో మురుగునీరు, ఖాళీ స్థలాల్లో నిలువ ఉండడం వల్ల అందులో దోమలు ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉందని, కావున మురుగు నీరు ఉన్న ఖాళీ స్థలాల్లో ఆయిల్ బాల్స్ వెయ్యాలని కోరారు. గతంలో మున్సిపాలిటీకి ఫాగ్ మిషన్లు తెప్పించడం జరిగిందని, వాటితో బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో ఫాగ్ (స్ప్రే) చెయ్యాలని కోరారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ పేర్కొన్నారు. సోమవారం కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన వారికి గుర్తించాలని ఆయన సూచించారు. ఇండ్లు లేని ఖాళీ స్థలం కలిగిన కుటుంబాలను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యతను కల్పించాలన్నారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాలు, ఇటీవల బీసీ కుల గణన అనుసరించి పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశం ఉన్నందున వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శుల రాజేందర్ రావు, మహబూబ్ అలీ, నవీన్, వెంకటరమణ, శివ కృష్ణ, సునీల్ యాదవ్, సాయిబాబా, బి. రాణి, రజిత, శుభ శబ్నం, సిహెచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

లక్ష డప్పులతో లాంగ్‌మార్చ్

- విజయవంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తోల యాదగిరి

నవతెలంగాణ-విలేకరుల బృందం
రామారెడ్డి : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పుల లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తోల యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సామ్యేల్ మాదిగ, సత్తిగారి లక్ష్మి, రాజనర్సు, బాణాపురం లావణ్య, చింతకుంట చిన్న లింగం, పద్మ లింగం తదితరులు పాల్గొన్నారు.

లక్ష దప్పులు, వెయ్యి గొంతులు పోస్టర్ల ఆవిష్కరణ
భిక్కనూర్ : ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష దప్పులు, వెయ్యి గొంతులు పోస్టర్లను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ప్రతి ఒక్క దళిత నాయకులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్, మండల అధ్యక్షులు రాజు, ప్రదీప్, స్వామి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మన్‌పల్లిలో దండోరా జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్
సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా జెండాను ఆవిష్కరించారు. గ్రామ సీనియర్ కార్యకర్త చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం దండోరా సంఘం నాయకుల మృతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో చేపడుతున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక కార్యక్రమ ర్యాలీని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూమయ్య, సీనియర్ జిల్లా నాయకులు లక్ష్మణ్ లింబూరి, మండలాధ్యక్షులు శంకర్, కార్యదర్శి దిలీప్, మంధర్న నాగురావు, గ్రామ నాయకులు శివ, చిన్న దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవం

నవతెలంగాణ-పొతంగల్
మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో ఆలయ 22వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రవీణ్, నానా మహారాజ్ ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం, హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత అన్నప్రసాదాలు వితరణ చేశారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఎడపల్లి
మండల కేంద్రంలోని పులి చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన గంగాదేవి ఆలయ ప్రారంభోత్సవంతో పాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఎడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రతిష్టించారు. అనంతరం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పల్లికొండ పెద్ద గంగాధర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నీరు వృథా పోకుండా మరమ్మతు పనులు

నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో సోమవారం మంచి నీరు పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వృథా పోతున్న దానిని గమనించి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది చేత మరమ్మతు పనులు చేయించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు నీరు వృథా చేయవద్దని, కాలనీలలో నీటి సమస్య ఉంటే గ్రామపంచాయతీలో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే వసతిగృహంలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)
భిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో గల మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహంలో రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి సోమవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు అందజేసి, విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

కాచాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలోని కాచాపూర్ గ్రామంలో సోమవారం హైదరాబాద్ పట్టణానికి చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీలు గాల్‌రెడ్డి, సుదర్శన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం ఈ పాఠశాలలు సందర్శించినట్టు ఆయన పేర్కొన్నారు. ఇటీవల పత్రికలలో పురుగుల బియ్యం వస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో ఆయన స్టాకును పరిశీలించి బియ్యంను శుభ్రం చేసిన తర్వాతే వండాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. స్వయంగా ఆయనే వంటలను విద్యార్థులకు వడ్డించారు. ఆయన వెంట పాఠశాల ప్రత్యేక అధికారి శ్యామల, వంట కార్మికులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-రెంజల్
తెలంగాణ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని రెంజల్ తహసీల్దార్ శ్రావణి కుమార్ సోమవారం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఇటీవల బియ్యం స్టాక్‌లో పురుగులు వస్తున్నాయని, వాటిని శుభ్రం చేయించి విద్యార్థులకు వంట చేయాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం వసతి గృహానికి డ్రైనేజీ పైప్‌లైన్ వేయడానికి స్థలాన్ని ఆయన పరిశీలించి త్వరలోనే మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు పాస్టర్ వార్డెన్ సుచరిత పేర్కొన్నారు. ఆయన వెంట ఎమ్మార్ఐ రవికుమార్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.